



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 1 | జనవరి | 2025 | పేజీలు : 18


## సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



ఇనుగుర్తి, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం వివిధ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ ఆకుల రవి గ్రామస్తులతో కలిసి సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఘనంగా

మిగతా 2లో..

## ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా 'సూర్య' దినపత్రిక


పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

### సూర్య దినపత్రిక నూతన 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రేవూరి



హనుమకొండ, డిసెంబర్ 31 మేజర్ న్యూస్.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఎప్పటికప్పుడు సూర్య దినపత్రికలో వార్తలు ప్రచురిస్తూ పాఠకుల ఆదరణ అభిమానాలు పొందుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

మిగతా 2లో..












## ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా

# 'సూర్య' దినపత్రిక



పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



## సూర్య దినపత్రిక నూతన 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రేవూరి

మొదటి పేజీ తరువాయి..

సూర్య దినపత్రిక 2025 నూతన క్యాలెండర్ ను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుక వెళ్లడమే కాకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుక వెళ్తుందన్నారు. సంచలన కథనాలు, సమాజాన్ని చైతన్య పరిచే కథనాలు ఎన్నో ప్రచురిస్తూ సూర్య నేటి దినపత్రిక ముందుందన్నారు. కార్యక్రమంలో పరకాల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ,సూర్య ఉమ్మడి బ్యూరో బి. పురుషోత్తం, పరకాల, దామెర ,గీసుకొండ కమలాపూర్ జర్నలిస్టులు గడ్డం బాలరాజు రాజ్ కుమార్ పవన్ తదితరులు పాల్గొన్నారు.





## సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



మొదటి పేజీ తరువాయి..

ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య,బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య,పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న,మాజీ సర్పంచ్ జాటోత్ హరిచంద్,మాజీ ఉప సర్పంచులు గుండ్రపల్లి దేవేందర్,గుగులోత్ నరేందర్,మాజీ ఎంపీటీసీ పింగిలి శ్రీనివాస్,పప్పుల వెంకన్న,గబ్బటి సురేష్,భగవాన్ ,పసునూరి ఐలయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను

# ఘనంగా సన్మానించిన సిపి



హనుమకొండ సూర్య ప్రతినిధి, డిసెంబర్ 31 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి మంగళవారం పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులు ఎస్.ఐలు ఉమాకాంత్, ఐలయ్య , ఏ.ఆర్ ఎస్.ఐ శ్రీనివాస్, పద్మా రావు కానిస్టేబుల్ లను పోలీస్ కమిషనర్ పూలమాలలతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కొసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని, ప్రస్తుతం పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు రేపటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని తెలిపారు. పదవీ విరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్ర మములో అదనపు డిసిపిలు రవి,సురేష్కుమార్, ఏసిపి అనంతయ్య ఆర్.ఐలు సతీష్, స్పర్జన్రాజ్, శ్రీనివాస్, శ్రీధర్ ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రులు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లికి అయ్యప్ప స్వాముల పూజలు



గణపురం,డిసెంబర్ 31 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 2024 సంవత్సరానికి స్వస్తి పలుకుతూ 2025లో ఎల్లమ్మ తల్లి దేవాలయం పూర్తి కావాలని మండల ప్రజలందరూ బాగుండాలని పూజలు చేసారు. గురు స్వాములు మామిండ్ల కృష్ణస్వామి యామ సుధీర్ గురు స్వామి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించగా ఈ కార్యక్రమంలో మామిండ్ల మోహన్ స్వామి,గుర్రం తిరుపతి స్వామి, మార్క సాయి,పోషాల. మల్లిక్ స్వామి, లావుడ్య వినోద్ స్వామి,బిట్టు,దూలం.శివ స్వామి,తిప్పని.వృషాల్ స్వామి,పబ్బ రాకేశ్ స్వామి,రోహిత్ స్వామి,అవుల .కిరణ్ స్వామి,హర్ష వర్ధన్ స్వామి,నారగాని.కిషోర్ స్వామి, బుక్యా రాజు స్వామి,భాస్కర్,రాజ్ కుమార్ స్వామి,శేఖర్ స్వాములు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ఏరియాలో మెడికల్ క్యాంపు



కన్నాయిగూడెం, డిసెంబర్ 31(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం గ్రామపంచాయతీ పరిధి లోని గుట్టల గంగారంలో వైద్య సదుపాయాలు లేని ప్రాంతంలో ములుగు ఎస్పీ ఆదేశాల మేరకు కన్నాయిగూడెం ఎస్ఐ ఇనిగాల వెంకటేష్ ఆధ్వర్యం లో డాక్టర్ గిరిబాబు గ్రామంలోని గొత్తి కోయ కుటుంబాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య సమస్యల్ని గుర్తించి, సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించి, తగిన మాత్రలు, టానికులు అందించి వ్యాధులు రాకుండా సూచనలు చేసారు.అనంతరం కన్నాయిగూడెం పోలీస్ లకి , మెడికల్ ఆఫీసర్స్ కి గుట్టల గంగారం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సివిల్ ,సీఆర్పీఎస్ సిబ్బంది మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## జయదేవ్ ఇండేన్ గ్యాస్ ఆధ్వర్యంలో ఘనంగా 9వ వార్షికోత్సవ వేడుకలు

### కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్న నిర్వాహకులు



కాటారం, డిసెంబర్ 31, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలకేంద్రంలోని జయదేవ్ ఇండేన్ గ్యాస్ 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నిర్వాహకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు, గ్యాస్ వినియోగదారులకు నూతన సంవత్సర 2025వ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ప్రతిఒక్కరు ప్రభుత్వం విధిస్తున్న గ్యాస్ సబ్సిడీని వినియోగించుకోవాలని కోరారు. ఎవరికైనా గ్యాస్ సబ్సిడీ పై సందేహాలు ఉంటే గ్యాస్ ఏజెన్సీ కి వచ్చి సమస్యలను నివృత్తి చేయనుకోవాలన్నారు. కార్యక్రమంలో జయ్ దేవ్ ఇండేన్ గ్యాస్ ప్రొప్రైటర్ గుగులోత్ దేవరాజ్ నాయక్, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో వైద్య శిబిరాలు

కన్నాయిగూడెం, డిసెంబర్ 31(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని లక్ష్మీపురం, తుపాకులగూడెం గ్రామాల పరిధిలోని పాఠశాలల్లో డాక్టర్ గిరిబాబు ఆధ్వర్యంలో మంగళవారం రోజున వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆయా పాఠశాలలోని పిల్లలను పరీక్షించి తగు వ్యాధులకు మందులను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం డాక్టర్ గిరిబాబు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి





విద్యార్థులకు పలు సూచనలు చేసారు. చలికాలంలో సాధారణంగాగా వచ్చే గవద బిళ్ళలు, జలుబు, దగ్గు, జ్వరం వంటి వ్యాధుల గురించి అవగాహనా కల్పించారు. అంటు వ్యాధులు ఒకరి నుంచి ఒకరికి ఎలా వ్యాప్తి చెందుతాయో వివరించడం జరిగింది. అనంతరం మధ్యాహ్న భోజనశాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, సబితా మరియు ఆశలు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి నుండి జాతీయస్థాయి క్రీడలకు

**అథ్లెటిక్స్ లో రాణిస్తున్న సంగీత**

**ఆటాడిందంటే మెడల్స్ రావాల్సిందే**

**తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల శిక్షణతో రాణిస్తున్న యువతి**

**స్పాన్సర్స్ ముందుకు వస్తే మరిన్ని పథకాలు**

కమలాపూర్ డిసెంబర్ 31 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ కుటుంబానికి చెందిన మౌటమ్ శ్రీనివాస రామ దంపతుల ఒక్కగానొక్క కుమార్తె సంగీత ప్రస్తుతం స్థానిక మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతుంది. చిన్నతనం నుండే ఆటపాటల్లో రాణిస్తున్న సంగీత గత కొద్ది సంవత్సరాలుగా అథ్లెటిక్స్ హామర్, డిస్కతో, జావలింత్రో లో రాణిస్తూ ఎన్నో పథకాలు మెడల్స్ సాధించింది. గతంలో





జాతీయస్థాయిలోనూ రాణించిన ఈ క్రీడాకారిని ప్రస్తుతం జరుగుతున్న ఎస్ జి ఎఫ్ పోటీల్లో జిల్లాస్థాయి నుండి, రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించింది. రాష్ట్రస్థాయిలో హామర్ విభాగంలో సెకండ్ ప్లేస్ లో, డిస్కస్ త్రో, జావలింగ్ త్రోలో మూడో ప్లేస్ లో నిలిచి పథకాలు రాణించగా, జార్ఖండ్లో జనవరి మొదటి వారంలో జరగబోయే జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో సత్తా చాటనుంది. రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తున్న యువతిని స్థానికులు అభినందిస్తుండగా, తల్లిదండ్రులు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నారు. స్పాన్సర్స్ ముందుకు వస్తే మరిన్ని పథకాలతో పాటు అథ్లెటిక్స్లో మంచి పేరు సంపాదిస్తుందని, స్పాన్సర్స్ ముందుకు రావాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. యువ క్రీడాకారిని ని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత,మాజీ ఉపసర్పంచ్ రమేష్, ముదిరాజ్ కులస్తులు శ్రీనివాస్ లు ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# పంగిడిపల్లిలో సీఎం చిత్రపటానికి రైతుల పాలాభిషేకం

కమలాపూర్ డిసెంబర్ 31 మేజర్ న్యూస్ సూర్య : మాట తప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని,ఏడాది కాలంలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిప్పారపు యుగేందర్ అన్నారు. కమలాపూర్ మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీ 80% రైతులకు లబ్ధి చేకూరిందని, రెండు రోజుల క్రితం కొంతమంది రైతులు చేసిన కార్యక్రమం ప్రభుత్వాన్ని తప్పుదోవ





పట్టించేలా ఉందని అన్నారు. వారు చేసిన ఆరోపణలో వాస్తవం లేదని 2 లక్షలకు పైన ఉన్న రైతులకు రుణమాఫీ ఇంకా కాలేదని అందులో ఉన్న వారు వాళ్లేనని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి ఇన్చార్జి ప్రణవ్ బాటలు వేస్తూ ప్రజల్లో ఎల్లవేళలా ఉంటున్నాడని, ప్రతి పథకం ప్రజలకు అందేలా చూస్తామన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని, ఇతర పార్టీల మాటలు నమ్మవద్దన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి, రైతులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర కార్యదర్శి బాలపురి కనకరత్నం, సాంబయ్య, రాజు, చిన్న బాబు, శ్రీను, ఆదిరెడ్డి, నరసయ్య, లింగారావ్, లింగమూర్తి, రైతులు పాల్గొన్నారు.

## వరంగల్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో నూతన సంవత్సరం సుఖశాంతులు నింపాలన్నారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. గతాన్ని సమీక్షించుకుని బంగారు భవిష్యత్తు నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లి విరియాలని, ప్రతి ఒక్కరూ ఆనందకరమైన జీవితం గడపాలని కోరుకుంటున్నానన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు నిర్దేశించుకుని, వాటిని సాధించేలా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా మరోసారి రాష్ట్ర, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31,మేజర్ న్యూస్ (సూర్య :కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ బయ్యారం, గార్ల,డోర్నకల్, మండలంలోని పలు గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేశారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల నిర్వహించాలని అన్నారు. ఇప్పటివరకు వచ్చిన ధాన్యం వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు.ధాన్యానికి సంబంధించి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా పడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మ్యాచర్ ఏ విధంగా ఉంది అని చెక్ చేశారు. సెంటర్కు కేటాయించిన రైస్ మిల్లులకు ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తూ రైస్ మిల్లులకు వేగవంతంగా త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగే లా చూడాలని, కొనుగోలు ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఎగుమతులకు అనుకూలమైన పంటలు పండించాలి




### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి డిసెంబర్31మేజర్ న్యూస్ (సూర్య): ఎగుమతులకు అనుకూలమైన పంటలు పండించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిఎం ఇండస్ట్రియల్ సల్మాన్ రాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సవేశంలో హైదరాబాదు నుండి రీజినల్ అథారిటీ డైరెక్టర్ ఆఫ్ జనరల్ఫారెన్ ట్రేడర్స్ శైలజ, మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ డిపార్ట్మెంట్ నుండి శ్రీనివాసరావు,ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్పోర్టర్స్ ఆఫ్ ఆర్గనైజేషన్ నుండి కులకర్ణి లు పాల్గొని జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, కాటన్ సెక్షన్ సెక్రటరీ నాగభూషణ్ , మిరప ఎగుమతి వ్యాపారి సదానందం ఆయా సంబంధిత శాఖల అధికారులు పాల్గొని జిల్లాలో ఫారెన్ కంట్రీలకు ఎగుమతి చేయుటకు అనువైన పంటల సాగు చేసే విధానాల పైన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎగుమతులకు అనుకూలమైన పంటలు మిరప, కాటన్, మామిడి , తదితర పంటలు



పండించడానికి కమిటీలు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించుటకు దిశ నిర్దేశం చేశారు. చాంబర్ ఆఫ్ కామర్స్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎగుమతి చేయుటకు అనువైన పంటలు వేసేందుకు రైతులకు అవగాహన కల్పించి ఎగుమతులను పెంచాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీతలక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, నాబార్డ్ డిడి యం రవి, ఎడిటెక్స్ టైల్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాల నిర్వహణలో అలసత్వాన్ని సహించేది లేదు

### నగర మేయర్ గుండు సుధారాణీ

### కమిషనర్ తో కలిసి ఇంజనీర్లు,ఈ ఈ ఎస్ ఎల్ నిర్వాహకులతో సమీక్షించిన మేయర్



వరంగల్ ప్రతినిధి డిసెంబర్31 మేజర్ న్యూస్ (సూర్య): వీధి దీపాల నిర్వహణలో అలసత్వాన్ని సహించేది లేదని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణీ ఆదేశించారు.మంగళవారం జిడబ్ల్యు ఎం సి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి వీధిదీపాల నిర్వహణ,పారిశుద్ధ్య వాహనాల మరమ్మత్తులపై ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్,ఈ ఈ ఎస్ ఎల్ నిర్వాహకులతో మేయర్ సమీక్షించి సమర్థవంతంగా చేయుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలో 83,750 వీధి దీపాలు ఏర్పాటుచేసి నిర్వహణ బాధ్యతలు ఈ ఈ ఎస్ ఎల్ చేపడుతుందన్నారు.ఈ ఈ ఎస్ ఎల్ సక్రమంగా వీధి దీపాలు,సెంట్రల్ లైటింగ్ లు నిర్వహించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసారు. వీధి దీపాలు వెలుగకపోవడం వల్ల రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని పలు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. రహదారులు,కాలనీలు, విలీన గ్రామాల్లో అన్ని వీధి దీపాలు వెలిగేలా చూడాల్సిన బాధ్యత పై ఈఈ ఎస్ ఎల్ పై ఉందన్నారు.ఆన్ అండ్ ఆఫ్ టైమర్లు,సర్వన డౌన్, సి సి ఎం ఎస్ సాంకేతిక సమస్యలను అధికమిస్తూ స్పేర్ పారట్స్ లను అందుబాటులో ఉంచుకొని పెండింగులో ఉండకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలన్నారు. బజాజ్, హెచ్ క్యూ, సూర్య, ఏజెన్సీల ద్వారా వీధి దీపాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం వెలగని 5 వేలకు పైచిలుకు వీధి దీపాల బల్బులను తక్షణమే అమర్చి వెలగేలా చూడాలని ఆదేశించారు. వీటి నిర్వహణ సక్రమంగా జరిగే విధంగా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అధికారులు అనునిత్యం పర్యవేక్షించాలన్నారు. పారిశుద్ధ్య వాహనాల మరమ్మత్తులపై మేయర్ సమీక్షిస్తూ రిపేరు నిమిత్తం షెడ్డు కు వచ్చిన స్వచ్ఛ ఆటోలు టిప్పర్లు, కాంప్రాక్టర్స్, ట్రాక్టర్స్, డోజర్లు తదితర వాహనాలను త్వరితంగా మరమ్మత్తులు జరిగేలా ఇంజనీరింగ్, సానిటేషన్ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్యా వాహనాల పార్కింగ్ కొరకు పోతన ల్యాండ్రో మాట్ పక్కన, బల్దియా ప్రధాన కార్యాలయం వద్ద ఖాళీ స్థలాల్లో పార్కింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్ఫర్ స్టేషన్ వద్ద స్వచ్ఛ ఆటో లను శుభ్రపరచుకొనుటకు నల్లాలు అమర్చాలని ఆదేశించినప్పటికీ అమలు కాకపోవడం పై అధికారులపై మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేగులర్గా వాహనాలు మరమ్మత్తుల కొరకు షెడ్ కు వస్తుంటాయని,ప్రణాళిక బద్ధంగా క్రమ పద్ధతిలో పారిశుధ్యానికి ఆటంకం కలగకుండా వేగవంతంగా మరమ్మత్తులు చేపట్టాలన్నారు.లోటు పాట్లు లేకుండా ఇంటింటి నుండి తడి పొడి చెత్త స్వచ్ఛ ఆటోల ద్వారా సేకరిస్తూ లాగ్ బుక్ నిర్వహిస్తూ స్వచ్ఛ వరంగల్ దిశగా పాటు పడాల్సిన బాధ్యత సానిటరీ ఇన్స్పెక్టర్ ల పై ఉందన్నారు.అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పదు అన్నారు.ఈ సమావేశంలో సీఎంహెచ్వో డాక్టర్ రాజిరెడ్డి, ఎంహెచ్ఓ రాజేష్,ఈ ఈ మహేందర్, డిలు శివానంద్,సారంగం, ఈ ఈ ఎస్ ఎల్ రమేష్, లైన్మెన్లు తదితరులు పాల్గొన్నారు.



# సమర్థవంతంగా డ్రోన్ సర్వే నిర్వహించాలి

## మేయర్ గుండు సుధారాణి, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

## యూజీడి డిపిఆర్ కోసం కొనసాగుతున్న డ్రోన్ సర్వే పురోగతి పై ఆరా



వరంగల్ ప్రతినిధి డిసెంబర్31 మేజర్ న్యూస్ (సూర్య): అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూ జీ డి)ఏర్పాటు కోసం నిర్వహిస్తున్న డోన్ సర్వే సమర్థవంతంగా పూర్తి చేయాలని మేయర్ గుండు సుధారాణి,బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేఅన్నారు.మంగళవారం ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో యూజీడి ఏర్పాటు కోసం కన్సల్టెంట్ లు ఎన్ కే బిల్ కాన్ శుభ్ కన్సల్టెంట్ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తన సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు కమిషనర్ కు సర్వే తీరును వివరిస్తూ వరంగల్ లోని రెండు ఏరియాల్లో హనుమకొండ లోని ఐదు ప్రాంతాలలో సర్వేను పూర్తి చేయాల్సి ఉందని మూడు జోన్ లలో సర్వే పూర్తి అయ్యిందని తెలుపారు. కమిషనర్ మాట్లాడుతూ సర్వే నిర్వహించు ప్రాంతాలలో బల్దియా కు చెందిన టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రభుత్వ ప్రైవేటు భూములను గుర్తించి భూ సేకరణ కు గల అవకాశాలు పరిశీలించాలని అన్నారు.నాగారం చెరువు, భద్రకాళి చెరువు,కోట చెరువు,హాసన్ పర్తి చెరువు కొత్తచెరువు ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో పరిశీలించి స్థానికం గా ఉన్న పరిస్థితులు నివేదించాలని మార్చి లోగా టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించిన నేపథ్యం లో డ్రోన్ సర్వేను వారం లోగా పూర్తి చేయాలని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్,ఈ ఈ లు మహేందర్,సంతోష్ బాబు, ఏ సి పి లు ఏర్షాధ్,రజిత,డి ఈ లు కార్తీక్ రెడ్డి,రవి కిరణ్, శ్యామ్,మోహన్ కన్సల్టెంట్ ప్రతినిధులు సందీప్ తివారీ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



# ఫలించిన కొండా దంపతుల కృషి

**వరంగల్ లోని కృష్ణ కాలనీ ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ,**
**హై స్కూల్ లకు నూతన బిల్డింగ్ నిర్మాణానికి ఆమోదం**

**ఇచ్చిన మాటకు కట్టుబడిన కొండా మురళీధర్ రావు, మంత్రి సురేఖ**
**మంత్రి కొండా సురేఖ చొరవతో త్వరలో సాకారమవనున్న విద్యార్థుల కల**

**రూ. 5.98 కోట్ల నిధులతో రూపుదాల్చనున్న నూతన భవనం**

**హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న విద్యార్థులు**

**మంత్రి సురేఖకు కృతజ్ఞతలు తెలిపిన కాలేజీ ప్రిన్సిపాల్,**
**హై స్కూల్ హెడ్ మాస్టర్ అశోక్ కుమార్**

వరంగల్ ప్రతినిధి డిసెంబర్31 మేజర్ న్యూస్ (సూర్య): మాజీ ఎమ్మెల్సీ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండా మురళీధర్ రావు ప్రత్యేక చొరవతో వరంగల్ జిల్లా స్టేషన్ రోడ్ లోని కృష్ణ కాలనీలో వున్న ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హై స్కూల్ లకు త్వరలో నూతన బిల్డింగ్ కాంప్లెక్స్ రూపుదిద్దుకోనుంది. గత ఆగస్టు నెలలో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హై స్కూల్ ను తనిఖీ చేసిన మురళీధర్ రావు 70 ఏళ్ళకు పైగా సేవలందిస్తూ వస్తున్న ఆ విద్యాలయాలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించారు.గోడలు, తరగతి గదులు మన్నికను కోల్పోయి, పెచ్చులూడి, వర్షపు నీటి నిల్వతో దుస్థితికి చేరుకున్న తీరును, విద్యార్థుల పడుతున్న బాధలను స్వయంగా తెలుసుకున్నారు.పాత బిల్డింగ్ స్థానంలో నూతన బిల్డింగ్ నిర్మాణం చేపట్టి, విద్యార్థులను కష్టాలను తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఈ దిశగా అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ స్వయంగా దృష్టి సారించి, కార్యాచరణను ప్రారంభించారు.ఇందుకు అవసరమైన నిధులను సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటి) ద్వారా సమీకరించి,త్వరలో నూతన బిల్డింగ్ నిర్మాణ పనులను ప్రారంభించేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు.జూనియర్ కాలేజీ నిర్మాణానికి రూ. 4.5 కోట్లు,హై స్కూల్ నిర్మాణానికి రూ.1.48 కోట్లు,మొత్తం





రూ. 5.98 కోట్లతో నూతన భవన నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ మేరకు తెలంగాణ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అంచనా ప్రణాళికలను సిద్ధం చేశారు.సిఎస్ఆర్ నిధులను సమీకరించిన వెంటనే నూతన బిల్డింగ్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. కొత్త బిల్డింగ్ నిర్మాణంతో తమ సమస్యలు తీరనుండటంతో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హై స్కూల్ విద్యార్థుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు .ఇచ్చిన మాటకు కట్టుబడి నాలుగు నెలల్లోనే నూతన బిల్డింగ్ నిర్మాణానికై మడమతిప్పకుండా కృషి చేసి,తమ కలను సాకారం చేసిన మాజీ ఎమ్మెల్సీ మురళీధర్ రావు,మంత్రి సురేఖ దంపతులకు విద్యార్థులు,వరంగల్ తూర్పు ప్రజలు రుణపడి వుంటారని సంతోషాన్ని వ్యక్తం చేశారు.నూతన బిల్డింగ్ నిర్మాణం దిశగా కార్యాచరణను వేగవంతం చేసినందుకుగాను ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ శరదృతి,హై స్కూల్ హెడ్ మాస్టర్ అశోక్ కుమార్ హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో మంత్రి కొండా సురేఖ కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంతో పాటు, వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తూనే వుంటామని మంత్రి సురేఖ అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రానికి రెండో రాజధానిగా వరంగల్ ను అత్యద్భుతంగా తీర్చిదిద్దే దిశగా పట్టుబట్టి ఒక్కో అభివృద్ధి కార్యక్రమాన్ని చేపడుతూ, వరంగల్ ఖ్యాతి విశ్వవ్యాప్తం అయ్యేలా శ్రమిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.



# జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**

**జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 31 మేజర్ న్యూస్: జిల్లా అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమిష్టిగా ప్రెస్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం జిల్లా ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.2025 సంవత్సరం అందరికీ శాంతి, సంతోషం, ఆరోగ్యం, అభివృద్ధి కలిగించాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన చిట్ట చివరి కుటుంబం వరకు చేరేలా అన్ని శాఖల అధికారుల సమిష్టి కృషితో ముందుకు ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితాలు ఆనందమయం కావాలని అన్నారు. జిల్లా అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. అధికారులకు బొకేలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర సామగ్రి ఇవ్వాలని ఆయన సూచించారు. శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే వివిధ శాఖల అధికారులు, తదితరులు బొకేలు, పుష్ప గుచ్ఛాలకు బదులు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు వంటివి అందించి పేద విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలవాలని తెలిపారు. త్వరలోనే వాటిని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నియమనిబంధనలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**యాక్ట్ ను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**



వరంగల్ ప్రతినిధి డిసెంబర్31 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన క్లినికల్ ఏస్టాబ్లిష్ మెంట్ కమిటీ మీటింగ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని సమీక్ష నిర్వహించారు.ఈ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అనుసరించి జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల రెన్యువల్ మరియు కొత్త గా రిజిస్ట్రేషన్ చెయడమైనది అని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నియమ నిబంధనలు పాటిస్తూ నిర్వహించాలని ప్రైవేటు క్లినిక్స్ యాజమాన్యానికి సూచించాలని ,యాక్ట్ ను అతిక్రమించినట్లు అయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కమిటీ సభ్యులనుద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,డిసిపి రవీందర్, డిఆర్ఓ విజయలక్ష్మి,జిల్లా ఫైర్ ఆఫీసర్ జి డబ్ల్యూ ఎం సి, శంకర్ లింగం,జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి,ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ కె నాగార్జున రెడ్డి,తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమై పనిచేస్తే పది కాలాలు గుర్తుండిపోతాం

### పదవి విరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాలి
### పంచాయతీ కార్యదర్శి హరిశ్చంద్రా రెడ్డిసేవలు మరువలేనివి
### అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి
### ఘనంగా పంచాయతీ కార్యదర్శి హరిశ్చంద్రా రెడ్డి కి వీడ్కోలు




గణపురం రూరల్, డిసెంబర్ 31 మేజర్ న్యూస్ సూర్య: ఉద్యోగ రీత్యా ప్రజలతో మమేకమై పనిచేస్తే పది కాలాలు వారికి గుర్తుండిపోతామని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి డిపిఓ నారాయణ రావులు అన్నారు. మంగళవారం మండలంలోని చెల్పూర్ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ పదవి విరమణ పొందిన చింతలపూడి హరిశ్చంద్రా రెడ్డి, పద్మ దంపతులకు




చెల్పూర్ రైతు వేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి జిల్లా పంచాయతీ అధికారి నారాయణ రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిగా హరిశ్చంద్రా రెడ్డి, గణపురం మండలంలో సుమారు 22 సంవత్సరాల పాటు సేవలు అందించడం గొప్ప విషయమన్నారు. పనిచేసిన ప్రతిచోట వివాదరహితుడిగా ప్రజల మన్ననలు పొందారని అన్నారు. పాలకవర్గంలో ఎవరున్నా వివాద రహితుడిగా తన విధులు నిర్వహించడం వల్లే ఈరోజు ఆయన పదవీ విరమణ వీడ్కోలు సమావేశానికి పెద్ద సంఖ్యలో మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు సహచర ఉద్యోగులు ప్రజలు తరలివచ్చారని వారు ఈ సందర్భంగా అన్నారు. పదవి విరమణ అనంతరం ఆయన తమ కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవనం గడపాలని వారు ఆకాంక్షించారు. అనంతరం తాజా మాజీ ప్రజా ప్రతినిధులు మండల పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది చెల్పూర్ గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో హరిశ్చంద్రా రెడ్డి, పద్మ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ భాస్కర్,జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఉమ్మల్ల విజేందర్ తదితరులు పాల్గొన్నారు.







## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి



టేకుమట్ల డిసెంబర్ 31 మేజర్ న్యూస్ సూర్య భారతదేశ మాజీ ప్రధానమంత్రి, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణం చెందినందుకుగాను ఐసిడిఎస్ టేకుమట్ల సెక్టార్ సూపర్వైజర్ సరోజ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ప్రభుత్వ హాయంలో దేశ ఆర్థిక లోటును తీర్చడం కోసం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎనలేని కృషి చేశారని, ఆయన అకాల మరణం భారతదేశానికి తీరని లోటు అని ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ చంద్రకళ,స్వప్న ,భాగ్యలక్ష్మి, వరమాల, రమ్య,నిర్మల,విజయ, అరుణ, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాల ఎదుట ఏబీవీపీ ఆందోళన



చిట్యాల, డిసెంబర్ 31 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయం ముందు మంగళవారం ఏబీవిపీ ఆధ్వర్యంలో బాలికలకు న్యాయం చేయాలని ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. కస్తూర్బా గాంధీ గురుకులంలో పని చేస్తున్న ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని గత 25 రోజులుగా సమ్మె నిర్వహించడంతో పాఠాలు జరగాక విద్యార్థినిలు సిలబస్ నష్ట పోతున్నారని ఏబీవీపీ నగర కార్యదర్శి బుర్ర అబిజ్ఞ గౌడ్ అన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు సమ్మె చేస్తున్నారని, చదువు తోపాటు వారి బాగోగులు, చూసుకోవలసిన వాళ్ళు ఎవరని ప్రశ్నించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టి బాలికలు చదువులో నష్ట పోకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అవినాష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్కులలో పునరుద్ధరణ పనులు చేపట్టండి



### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### హార్టికల్చర్ అధికారులతో సమావేశం

వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 31 ,మేజర్ న్యూస్ సూర్య:: పార్కులలో పునరుద్ధరణ పనులు చేపట్టాలని బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఉద్యానవన అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో హార్టికల్చర్ అధికారులతో ఏర్పాటు చేసిన సమా వేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచ నలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా 27 పార్కు లలో దెబ్బతిన్న వివిధ అభివృద్ధి పనులను చేపట్టాల్సిన అవ సరం ఉందని ఇందుకోసం ఉద్యానవన ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సిబ్బంది సమన్వయం తో వేగవంతం గా పనులు పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. పార్కులలో దెబ్బతిన్న ఓపెన్ జిమ్ పరికరాలు, పిల్లలు ఆడుకునే ఆట పరికరాలు గుర్తించి వాటికి వెంటనే మరమత్తులు చేయాలని, దెబ్బతిన్న లైటింగ్ ను తిరిగి ఏర్పాటు చేయాలని ఇందుకోసం అంచనాలు తయారు చేయాలని సూచించారు.పార్కుల్లో నీటి సరఫరా సమస్యలు ఉంటే ఇంజనీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని, పార్క్ లలో గ్యాప్ ప్లాంటేషన్ చేపట్టాలని, కొత్తగా నిర్మించిన పార్కుల్లో ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాటు చేసేలా చూస్తూ వాకర్స్ అసోసియేషన్స్ వారి సహకారం తో పార్కు లు సమర్థవంతంగా నిర్వహించేలా చూడాలని పేర్కొన్నారు. వివిధ రకాల కారణాలతో పార్క్ లలో పడిపోయిన, దెబ్బతిన్న గోడలు తదితర సివిల్ పనులను గుర్తించి వాటి పునరుద్ధరణకు అంచనాలు సిద్ధం చేయాలని అన్నారు. సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ )కింద షాపింగ్ మాల్స్ ఇండస్ట్రీస్ వారి ఆర్థిక సహకారం తో పనులు పనులు పూర్తి చేసేలా చూడాలని, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్ జీ టి) వారి ఆదేశం మేరకు కోట చెరువు ప్రాంతం లో గ్రీనరీ ఏర్పాటు చేయడానికి రెండు వరుసల్లో మొక్కలను నాటేలా ప్రణాళిక లు సిద్ధం చేయాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు రమేష్, లక్ష్మారెడ్డి తో పాటు ఈ ఈ మహేందర్ , హార్టికల్చర్ అసిస్టెంట్లు ప్రిన్సి, అశ్విని, అనూహ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు




## పౌర హక్కుల పై అవగాహన సదస్సు



తరిగొప్పుల డిసెంబర్ 31 మేజర్ న్యూస్ సూర్య:: రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కుల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తరిగొప్పుల తాహసిల్దార్ నాగేశ్వర చారి అన్నారు మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామంలో పౌర హక్కుల పై మంగళవారం రోజున ప్రజలకు అవగాహన కల్పించారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగం కలిగించిన వ్యక్తులపైన శాఖాపరమైన చర్యలు చేపట్టి హాక్కుల సాధన కోసం కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీదేవి ఆర్ఐ రవీందర్ గ్రామ కార్యదర్శి రవీందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి వాము దగ్ధం



తరిగొప్పుల డిసెంబర్ 31 మేజర్ న్యూస్ (సూర్య) : గుర్తుతెలియని వ్యక్తులు గడ్డివాముకు నిప్పంటించిన సంఘటన తరిగొప్పుల మండలంలో మంగళవా రం రోజు న చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం. మండల కేంద్రానికి చెందిన మెరుగు శ్రీనివాస్ రోజువారిగానే మంగళవా రం ఉదయం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి తన పాడి గేదెకు పాలు పితుకొని ఇంటికి వచ్చాడు. మధ్యాహ్నము గేదెకు నీళ్లు పెట్టేందుకు పొలం వద్దకు వెళ్లగా గడ్డివాము దగ్ధమైంది. 200 గడ్డి కట్టలను పశువుల మేత కోసం కొనుగోలు చేశానని రూ 30 వేల నష్టం వాటిల్లిందని రైతు బోరున విలపించాడు. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులతో పాటు తోటి రైతులు ప్రభుత్వాన్ని కోరారు.






## బస్టాండ్ రైల్వే స్టేషన్లలో తనిఖీలు చేపట్టిన యాంటీ డ్రగ్స్ టీం

### జనసంచార కేంద్రాల్లో పెరిగిన పోలీసుల నిఘా

హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ సూర్య: నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ వరంగల్ కమిషనరేట్ పోలీసులు మరింత అప్రమత్తమైయ్యారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్స్ టీం పోలీసులు, డాగ్ స్క్వాడ్,స్థానిక పోలీస్ అధికారుల కలిసి హనుమకొండ బస్టాండ్ తో పాటు, కాజీపేట రైల్వే స్టేషన్ లో ముమ్మర తనిఖీ లు చేపట్టారు. అనుమానిత ప్రయాణికుల బ్యాగులను పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో కాజీపేట ఆర్. ఐ శివకేశవులు, హనుమకొండ ఇన్స్ స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి, సతీష్ తో పాటు యాంటీ డ్రగ్స్ బృందం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పాత్రికేయుడు తిలక్ బాబు మృతి పట్ల ఐజేయు నాయకుల ఘన నివాళులు



శాయంపేట, డిసెంబర్ 31 ,మేజర్ న్యూస్ సూర్య: శాయంపేట మండలం నవ తెలంగాణ పాత్రికేయుడు బాల్నే తిలక్ బాబు(53) సోమవారం అర్ధరాత్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. కాగా దివంగత తిలక్ బాబు పార్థివ దేహానికి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కేశవమూర్తి, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, ఢీంబాయ్ టీవీ న్యూస్ ఛానల్ సీఈవో వేముల సదానందం నేత, మన తెలంగాణ స్పెషల్ కరస్పాండెంట్, టియు డబ్ల్యుజే ఐజేయు జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ రాష్ట్ర కన్వీనర్ వల్లాల వెంకటరమణ, జిల్లా ప్రతినిధి చెరుకు వేణు ప్రసాద్, వన్ ఇండియా వరంగల్ జిల్లా ప్రతినిధి బండారి ప్రమోద్ కుమార్, శాయంపేట మండల మాజీ ఎంపిపి, వేజ్ బోర్డు మెంబర్ బాసాని చంద్రప్రకాష్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బాల్నే తిలక్ బాబు మృతి పట్ల వారు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య



హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ సూర్య: ఆంగ్ల నూతన సంవత్సరం 2025 ను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.అన్ని తరగతుల విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలని, నూతన సంవత్సరంలో మరింత అభివృద్ధి సాధించాలని చెప్పారు. రానున్న కొత్త సంవత్సరం 2025 లో హనుమకొండ జిల్లాను ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు అందరి సహకారంతో మరింత ముందుకు తీసుకు వెళ్ళేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. అభివృద్ధిలో జిల్లా ప్రజలందరూ సహకారమందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ ప్రతినిధి డిసెంబర్31 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా అభివృద్ధిలో భాగంగా 2024 మిగిల్చిన మధురస్మృతులు విజయాలను గుర్తుచేసుకుంటూ,వాటి కోసం కష్టించిన వారందరికీ కలెక్టర్ డాక్టర్ సత్య శారద ధన్యవాదాలు తెలిపారు. కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ 2025 లో ప్రజలందరికి సుఖ సంతోషాలు కలగాలని, చేపట్టిన పనులన్నీ నిర్విఘ్నంగా విజయవంతం కావాలని,వరంగల్ జిల్లా అభివృద్ధిలో పోటీపడుతూ మరిన్ని విజయాలు సాధించాలని కలెక్టర్ ఆకాక్షించారు.

# సఖి వన్ స్టాప్ సెంటర్ పరిశీలన



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి డిసెంబర్31 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ నగరంలోని ఆటోనగర్ రోడ్ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సమీపంలో నిర్మిస్తున్న సఖి వన్ స్టాప్ కేంద్ర ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం జిల్లా సంక్షేమ అధికారి,సంబందిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి 100 ఫీట్ల రహదారి సఖీ భవన ప్రాంతం గుండా వెళ్ళుతున్న నేపద్యంలో సంబంధించిన మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించి,సాధ్యమైతే ఆ మార్గాన్ని ప్రక్కకు మళ్లించి నిర్మాణంలో ఉన్న సఖి కేంద్రానికి,జ్యూవెనైల్ హోమ్,ఆటంకం కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు ఉన్నత అధికారులకు పంపించుటకు చర్యలు తీసుకోవాలని రోడ్ల భవనాల శాఖ అధికారిని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి,సఖి కేంద్రం పరిపాలనా. దికారి శ్రీలత,స్థానిక తాసిల్దార్ ఇక్బాల్,ఆర్ అండ్ బి ఏ ఈ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా రంగానికి కేంద్రంగా నిలుస్తున్న హనుమకొండ

### మౌళిక వసతులు,అభివృద్ధి కోసం కృషి చేస్తా

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ సూర్య: క్రీడా రంగంలో అన్ని విధాలుగా సౌకర్యాలు ఉన్నాయని క్రీడా కేంద్రంగా హనుమకొండ అభివృద్ధి చెందుతుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో జరుగుతున్న అథ్లెటిక్స్ టోర్నమెంట్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.స్టేడియంలో జరుగుతున్న బాలిక, బాలుర 1500మీటర్ల పరుగుల పందెం,లాంగ్ జంప్ క్రీడాలను జెండా ఊపి ప్రారంభించారు. క్రీడా రంగం అభివృద్ధి కొరకు స్థానిక శాసనసభ్యుడిగా అన్ని సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.క్రీడాలా పోటిల్లో ఉత్తమ ప్రతిభ చూపాలని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ చైర్మన్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు, జిల్లా క్రీడాశాఖ అధికారి అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, నాయిని లక్ష్మా రెడ్డి, స్థానిక నాయకులు, క్రీడాకారులు, కోచ్ తదితరులు పాల్గొన్నారు.





# ఫర్టిలైజర్స్ షాపులు తనిఖీ చేసిన ఎడిఎ రమేష్



చిట్యాల, డిసెంబర్ 31 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ఫర్టిలైజర్స్ షాపులను మంగళవారం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్ రమేష్ తనిఖీ చేశారు. ఫర్టిలైజర్స్ యజమానులు ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరకు ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే తమ షాపుల లైసెన్సులు రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు. తనిఖీల్లో స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్ లను పరిశీలించారు. డీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఎరువులు విక్రయించాలని, రైతులకు తప్పని సరిగా బిల్లు ఇవ్వాలని కోరారు. డీలర్లు ఏమైనా అవకతవకలకు పాల్పడితే లైసెన్స్ రద్దుతో పాటు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏ ఈ ఓ లు డీలర్లు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**మాతృశ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దొంతుల శ్రీనివాస్**



టేకుమట్ల డిసెంబర్ 31 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి నియోజకవర్గంలోని టేకుమట్ల మండల ప్రజలందరూ ఈ క్రోధి నామ సంవత్సరంలో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో క్షేమంగా ఉండాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నానని మాతృశ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు దొంతుల శ్రీనివాస్ మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవనం గడుపుతూ ఉండాలని, జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఈ సంవత్సరంలో చేరుకోవాలని,అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ,టేకుమట్ల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు అని మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకుడు దొంతుల శ్రీనివాస్ అన్నారు.



# హయగ్రీవాచారి మైదానంలో ఎగ్జిబిషన్ ప్రారంభం

**ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించిన వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే, కూడా చైర్మన్**

హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ బాలసముద్రం లోని కుడా మైదానం (హయగ్రీవ చారి మైదానం)లో ఎగ్జిబిషన్ ను మంగళవారం హన్మకొండ శాసన సభ్యులు నాయిని రాజెంధర్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం, సంక్రాంతి సెలవుల్లో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పిల్లలు పెద్దలు అందరూ సాయంత్రం వేళ సందర్శించి ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపి మానసిక ప్రశాంతతను పొందాలని ఆయన కోరారు. అనంతరం ఎగ్జిబిషన్ యాజమాని అస్లాం మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ ను హన్మకొండ, వరంగల్ కాజీపేట జంటనగరాల ప్రజలకోసం ఈసారి ఒక క్రొత్త వెరైటీ ఉండాలి అనే ఉద్దేశ్యంతో మైసూర్ ప్యాలెస్ సెట్ ముఖ ద్వారం, మ్యూజికల్ ఫౌంటెన్ ను ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు, అలాగే సందర్శకులను విశేషంగా పిల్లలను పెద్దలను సంతోష పెట్టే అంతర్జాతీయ స్థాయిలో ఇటాలియన్ టైప్ అమ్యూజ్మెంట్ పార్క్, దేశంలోని భిన్న సంస్కృతుల ను ప్రతిబింబించే రాజస్తాన్, లక్నో, హర్యానా మరెన్నో రాష్ట్రాల కలంకారీ, చేనేత, ఫ్యాన్సీ బ్యాంగిల్స్, ఇమిటేషన్ జ్యూవెలరీ, లెదర్ గూడ్స్, రుచికరమైన కలకత్తా చాట్ బండార్, సిమ్లా మిర్చి, డిల్లీ పాపడాలు అలాగే శీతల పానీయాలు, ఐస్క్రీమ్ తదితరాలు సందర్శకుల కోసం కోసం సుమారు 100 కు పైగా స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి రోజూ సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ప్రదర్శన ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, హన్మకొండ మైనారిటీ కాంగ్రెసు నాయకులు అజీజ్ మీర్జా మేనేజర్లు డి. రాజేంద్రప్రసాద్, ఫిరోజ్, 30 వ డివిజన్ కార్పొరేటర్ రావుల కోమలకిషన్, 5వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భాజపా జిల్లా అధ్యక్షుని జన్మదిన వేడుకలు



రేగొండ, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ (సూర్య): భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిశిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు రేగొండలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని భాజపా మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో నిశిధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆయనతో కేక్ కట్ చేపించి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల కోసం అలుపెరుగని సేవలు చేస్తున్న నిశిధర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మండల నాయకులు కోరుకున్నారు. ఆయన నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తామని వారు అన్నారు. తన జన్మదిన వేడుకలను ప్రేమతో ఘనంగా నిర్వహించిన మండల భాజపా నాయకులకు నిశిధర్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి,బుచ్చిరెడ్డి, గన్రెడ్డి లింగారెడ్డి, పెండెల రాజు,బండారి రవీందర్ ,మేకల రవీందర్,అంబటి రాజ్ కుమార్,ముత్యం, రఘు,శివకృష్ణ, శంకర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాలి

**ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 31 మేజర్ న్యూస్: పదవి విరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాలనిఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరని జయశంకర్ భూపాలపల్లి ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పదవీవిరమణ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ యాటకాల సుధాకర్ ను ఎస్పి సన్మానించారు. గత 41 ఏళ్లు గా పోలీస్ శాఖలో పనిచేసి సేవలు అందించడం అభినందనీయమన్నారు. పదవి విరమణ అనంతరం ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని ఎస్పి కిరణ్ ఖరే సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ వేముల శ్రీనివాస్, రిజర్వు ఇన్స్పెక్టర్ నగేష్, జిల్లా పోలీస్ అధికార సంఘం నేత యాదిరెడ్డి, పదవి విరమణ పొందిన సుధాకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్**



టేకుమట్ల డిసెంబర్ 31 మేజర్ న్యూస్ సూర్య: టేకుమట్ల ప్రజలకు,ప్రజా ప్రభుత్వ ఏర్పాట్లు ఎన్నో అవమానాలు,అవస్థలు పడిన నాతోటి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు 2025 నూతన సంవత్సరం సరికొత్త ఆనందాలను,అంతులేని ఐశ్వర్యాలను ,సుఖసంతోషాలను, ఆయు, ఆరోగ్యాలను ప్రసాదించాలని ఆ దేవుడిని ముందుగా ప్రార్థన చేస్తున్నా భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల జీవితాల్లో మార్పును తీసుకువచ్చేలా మీ అందరి సంకల్పబలంతో శాసనసభ్యులుగా ఎన్నికైన మన అందరి ప్రియతమ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యేగాఎన్నికైన నాటి నుంచి నిత్యం ప్రజల పక్షాన ఉంటూ ప్రజల కష్టాలే తన కష్టాలుగా భావించి ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందడంలో ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజ లకు వారధిగా ప్రజల మన్ననలు పొందుతన్న మన నాయకుడు 2025వ సం వత్సరంలో మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గం ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతారని ఆశిస్తున్నాను. ఇందిరమ్మ రాజ్యం తీసుకు వచ్చేందుకు.. దళిత,గిరిజన, బహుజన,ఆదివాసీ,మైనారిటీ సహా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని అందించేందుకు నిరంతరం కృషి చేస్తోందని తెలియజేయుటకు గర్వపడుతున్నాను. ముఖ్యంగా గ్యారంటీల అమలుతో తెలంగాణ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకు రావడానికి మన ప్రజా ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోంద తెలియజేయుటకు సంతోషిస్తున్నాను. అధికారంలోకి వచ్చే నాటికే గత పాలకులు ఖజానాలో ఒక్క రూపాయి లేకుండా చేసినా.. పైపెచ్చు సుమారు మైనస్ రూ.4 వేల కోట్లతో రాష్ట్రాన్ని అప్పగించినా..ఆరు గ్యారంటీలను అమలు చేస్తుంది మన ప్రజా ప్రభుత్వం. నిరుద్యోగులకు జాబ్ కేలండర్ ద్వారా నియామకాలు,200 యూనిట్లు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ హామీలను అమలు చేస్తుంది మన ప్రజా ప్రభుత్వం. అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడాలేని విధంగా ఒకేసారి రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేశాము.తాజాగా రాష్ట్రంలోని ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించబోతోంది మన ప్రజా ప్రభుత్వం. ఇందిరమ్మ రాజ్యంలో అర్హతలే ప్రమాణికంగా,ప్రతి తెలంగాణ బిడ్డకు సంక్షేమ పథకాలను అందించేలా ప్రజాపాలన నిర్వహిస్తున్నామని తెలిపేందుకు సంతోషిస్తున్నాను. ఈ నూతన సంవత్సరాన.. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యం కలగాలని, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటా సంక్షేమ సిరులు కురవాలని కోరుకుంటూ.. మరొక్కసారి మండల ప్రజలకు అధికారులకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ తెలిపారు.

# వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించాలి



## ఉరి తాళ్లతో నిరసన

## 22వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 31 మేజర్ న్యూస్: గత 18 ఏళ్లుగా తెలంగాణ సమగ్ర శిక్షలో వెట్టి చాకిరి చేస్తూ జీవనం సాగిస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కంకల రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల వేణు డిమాండ్ చేశారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం 22 రోజులకు చేరింది. మూకుమ్మడిగా ఉరి తాళ్లు వేసుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ఏడాది సెప్టెంబర్ 13న టిపీసీసీ అధ్యక్షుడి హోదా లో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు హనుమకొండలో ఏక శిల పార్క్ వద్ద చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించారని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వందరోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమ లు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజే షన్ చేయాలని, ఉద్యోగులకు 10 లక్షల హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు 108 రోజులు వేతనం తో కూడిన ప్రసూతి సె లవులు, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్. మరణించిన ఉద్యోగ కుటుంబాలకు 15 లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మ హిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవు లు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి



జీవితాల్లో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేటతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నారని, వారిని రెగ్యులర్ చే యాలని, లేనిపక్షంలో పే స్కేల్ ప్రకటిస్తే ఆనందంగా వారి వృత్తి నిర్వహణలో ప్రభుత్వా నికి, ఇటు ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉంటూ కార్యనిర్వహణలో అంకితభావంతో పాల్గొంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చాంద్ పాషా, మహిళా అధ్యక్షురాలు చల్ల సునీత, మహేందర్ రెడ్డి, చంద్రకళ, నరేష్, రాజు, తిరుపతి, సుదర్శన్, సతీష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహా నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## మేయర్ గుండు సుధారాణి



వరంగల్ ప్రతినిధి డిసెంబర్31 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ మహా నగర ప్రజలకు గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని, ప్రజల జీవితాల్లో మరింత వెలుగులు నింపాలని, అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మేయర్ ఆకాక్షించారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న రెస్టారెంట్

## నాణ్యత లేని ఫుడ్ తో అడ్డ గోలు వ్యాపారం

## ఇటివల రెస్టారెంట్ లో ఫుడ్ తిని కొని ఊపిరి తో బయట పడ్డ వ్యక్తి

## బడాబాబుల పలుకుబడితో చర్యలు శూన్యం

## రెస్టారెంట్ ముందు ధర్నాకు సిద్ధమౌతున్న బాధితుడు



వరంగల్ ప్రతినిధి డిసెంబర్31 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ ఖమ్మం రోడ్డు బొల్లికుంట వాగ్దేవి కాలేజ్ ప్రాంతంలో వున్న ఓ రెస్టారెంట్ లో ఫుడ్ తిని చావు కొన ఊపిరితో బయటపడ్డ ఓ వ్యక్తీ.రెస్టారెంట్ లో తిన్న ఫుడ్ తో ఫుడ్ పాయిజన్ అయినట్లు డాక్టర్లు నిర్ధారించిన కూడా బడాబాబుల, రాజకీయ నాయకుల పలుకుబడితో రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవడం లేదని బాధితులు ఆవేదన చెందుతున్నారు.నాణ్యత లేని ఫుడ్ తో అడ్డ గోలు వ్యాపారం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అని అన్నారు.ఇటీవల ఫుడ్ తినిఆసుపత్రిలో చికిత్స పొంది ఇప్పటికి ఇంకా అనారోగ్య సమస్య లతో ఇబ్బందులు పడుతున్న బాధితుడు.రెస్టారెంట్ లో జరిగిన ఫుడ్ పాయిజన్ పై అధికారులకు తెలిపిన బాదితుడికి గాలితో నీటితో కూడా ఫుడ్ పాయిజన్ అవుతుందని ఉచిత సలహా ఇస్తున్న అధికారుల తీరుపై పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండారెస్టారెంట్ పై ఫుడ్ ఇన్స్పెక్టర్ కి ఫిర్యాదు చేస్తే రెస్టారెంట్లో షాంపిల్ తీసుకువెళ్లి రిపోర్టు కోసం సమయపాలన చేస్తున్న ఫుడ్ ఇన్స్పెక్టర్ వ్యవహారం పై అదికారులు దృష్టి పెట్టాలని అన్నారు.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రెస్టారెంట్ పై చర్యలు తీసుకునే అధికారులు లేరా ? ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే రెస్టారెంట్ కు సపోర్ట్ చేసే ఎంత పెద్ద బడాబాబులు అయిన సరే కంజ్యూమర్ కోర్టులోనైనా ఆ రెస్టారెంట్ పై పోరాటం చేస్తానని చెబుతున్న బాధితుడు. అవసరం అనుకుంటే తనకు జరిగిన అన్యాయం పై తన కుటుంబ సభ్యులతో రెస్టారెంట్ ముందు ధర్నా చేసేందుకు బాధితుడు సిద్ధం అయినట్లు సమాచారం.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన ఆర్యవైశ్య సంఘం



జఫర్ గడ్, డిసెంబర్ 31 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో ఇటీవల జరిగిన ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన అంచురి యుగంధర్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుని ఎన్నికైన యుగేందర్ ను కడియం శ్రీహరి ఈ సందర్భంగా అభినందించారు. ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కొరకు సహకరించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా సలహాదారు సిహెచ్ కృష్ణమూర్తి, దాంశెట్టి సోమయ్య, శ్రావణ్ కుమార్, ఉమ్మడి అశోక్, రమేష్, కృష్ణమూర్తి, సుధీర్, సంతోష్ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో ల కమిటీ ఎన్నిక

కమలాపూర్ డిసెంబర్ 31 మేజర్ న్యూస్ సూర్య : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అదనపు కార్యక్రమ అధికారుల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. హనుమకొండ డిఆర్డిఏ కార్యాలయంలో సమావేశమైన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అదనపు కార్యక్రమ అధికారులు గతంలో ఎన్నుకున్న కమిటీ వ్యక్తిగత కారణాల దృష్ట్యా రాజీనామా చేయడంతో మంగళవారం రోజున నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా భీమదేవరపల్లి ఏపీవో గా పనిచేస్తున్న పెరుమాండ్ల కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఐనవోలు ఏపీవో నక్క కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా శాయంపేట ఏపీఓ కీర్తి అనిత, ప్రధాన కార్యదర్శిగా కమలాపూర్ ఏపీవో నలమాసుల రమేష్, కోశాధికారిగా ధర్మసాగర్ ఏపీఓ మార్క సంపత్, సహాయ కార్యదర్శిగా హసన్ పర్తి ఏపీవో కలకట్ల విజయలక్ష్మి, ఈసీ మెంబర్స్ గా పరకాల ఏపీవో మార్త ఇందిర, వేలేరు ఏపీవో కే విజయ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

# పర్యటనను విజయవంతం చేయండి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల (ఆత్మకూర్), డిసెంబర్ 31 ,మేజర్ న్యూస్ సూర్య: జనవరి 5వ తేదీన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గీసుకొండ మండల పర్యటనను విజయవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ లోని శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దె సమీపంలో గల జివిస్ఆర్ కన్వెన్షన్ హాల్లో పరకాల నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి





పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల ప్రోత్సాహంతోనే తాను పరకాలను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ధైర్యం వస్తుందని తెలిపారు. మొగిలిచర్ల, గొర్రెకుంట, విశ్వనాధపురం లో సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. నాయకులు కార్యకర్తలు నాయకత్వాన్ని పెంచుకోవడానికి ప్రజల్లో విశ్వాసాన్ని నమ్మకాన్ని పెంచు కోవాలన్నారు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి తన జీవితాన్ని అంకితం చేశారని,నిబద్ధత నీతి నిజాయితీగల గొప్ప వ్యక్తి అని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి గ్రామాలలో పేదలను ఆర్థికంగా బలపడేలా చేశారన్నారు.సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత, తదితర పథకాలను అమలు చేశారని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





### గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ గా ఏ. మత్రు నాయక్

#### కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మత్రు నాయక్

జనగామ అర్బన్, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ సూర్య: హైదరాబాద్ జీహెచ్ఎంసీలో పనిచేసి గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ పీడీ గా ఏ. మత్రు నాయక్ పదోన్నతిపై జిల్లాకు వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పదోన్నతి పై జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన మాత్రు నాయక్ ని కలెక్టర్ అభినందించారు. వృత్తి పట్ల నిబద్ధతో పనిచేసి ప్రజల, తోటి అధికారులతో సత్సంబంధాలు పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తోటి అధికారులు మాత్రు నాయక్ ని స్వాగతించారు.



# గత సంవత్సరం కంటే ఈసారి నేరాల నియంత్రణ తగ్గింది

## అన్యువల్ ప్రెస్ మీట్ లో జిల్లా ఎస్పీ శబరీష్

ములుగు ప్రతినిధి డిసెంబర్ 31 మెజర్ న్యూస్ సూర్య: గత సంవత్సరం కంటే ఈసారి నేరాల నియంత్రణ క్రైమ్ రేటు తగ్గిందని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు. మంగళవారం విలేకరులతో ఏర్పాటు చేసిన అన్యువల్ ప్రెస్ మీట్ లో కార్యక్రమం లో ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్. 2024 సంవత్సరం లో జరిగిన నేరాలు, నిందితులకు పడిన శిక్షలు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, నేరాల నియంత్రణ కు తీసుకొన్న ప్రత్యేక చర్యలు తదితర అంశాల పై మాట్లాడుతూగత సంవత్సరంతో పోల్చి చూసుకుంటే జిల్లాలో క్రైం రేటు పెరిగిందని, నేరస్తులకు నేరానికి తగ్గ శిక్షలు విధించడంలో పూర్తిగా సఫలీకృతం అయిందని జిల్లాలోని 375 ఈసీసి టీవీ కెమెరాలని కలిపి కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం ద్వారా నేరాల నియంత్రించి కేసులని ఇన్వెస్టిగేషన్ చేయడం సులభతరం 2024 సంవత్సరం లో విసిబుల్ పోలీసింగ్ ద్వారా చట్టవిరుద్ధంగా ట్రాన్స్ పోర్ట్ చేస్తున్న పిడిఎస్ రైస్, ఇసుక, గంజాయిని 59 కిలోల గంజాయిని పట్టుకోవడం ఎఫ్ ఐ ఆర్ నమోదులో ఎటువంటి తారతమ్య లేకుండా గత సంవత్సరంలో జిల్లా పరిధిలో 1597 కేసులు ఈ సంవత్సరం డిసెంబర్ 27 వరకు 2148 కేసులు నమోదు అయ్యాయని 2024 సంవత్సరం లో రేప్ కేసులు 2023 సంవత్సరం కన్నా తక్కువగా నమోదు అయ్యాయని ఈ సంవత్సరంలో జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా మేడారం,ఎం. పి. ఎలెక్షన్ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పార్లమెంటు ఎన్నికలు, వీవీఐపీ పర్యటనల సమయంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.సమాజంలో శాంతిని నెలకొల్పడంలో, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నేరాలను నివారించడంలో అప్రమత్తంగా





వ్యవహరిస్తూ ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు,విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని,భరోసా సెంటర్ ఏర్పాటు,రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో నివారణా చర్యలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నివారించగలిగామని. జి ల్లాలో యువతకి క్రికెట్ అండ్ వాలీబాల్ టోర్నమెంట్ లని నిర్వహించి మత్తు వల్ల కలిగే నష్టం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, ములుగు అదనపు ఎస్పీ సదానందం,డీఎస్పీ డీసీర్బ్ కిశోర్ కుమార్, ములుగు డీఎస్పీ రవీందర్,ఎస్ బి ఇన్స్పెక్టర్ అజయ్,సి సి ఎస్ ఇన్స్పెక్టర్ రమేష్,సి ఐ శ్రీనివాస్ , సి ఐ రవీందర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# వణికిస్తున్న వానరాలు



### గీసుగొండ మండలంలో వానర దండు

### ఇళ్లలోకి చొరబడి బీభత్సం

### రోడ్లపై వెళ్తున్న వారిమీద పడి దాడులు

### ప్రభుత్వ కార్యాలయాలపై తిష్ట

### బయటకు రావాలంటే జంకుతున్న వృద్ధులు,చిన్నారులు

### నియంత్రణ చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు

గీసుగొండ డిసెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) వనాల్లో ఉండాల్సిన కోతులు జనావాసాల్లోకి చేరి గుంపులు గుంపులుగా తిరుగుతూ జనాలపై దాడి చేస్తున్నాయి.మండల కేంద్రంతో పాటు,ఎలుకుర్తి, మచాపూర్, రాంపు రం, మనుగొండ గ్రామాల్లో కోతుల బెడద రోజురోజుకు పెరుగుతోంది.ఏ గ్రామంలో చూసినా కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతూ జనాలపై దాడి చేస్తున్నాయి. ఇళ్లు,దుకాణాల్లో తినుబండారాలు, వస్తువులను ఎత్తుకెళ్తున్నాయి. కూరగాయలు,పండ్ల చెట్లను ధ్వంసం చేస్తున్నాయి.కోతుల భయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఇళ్లలోని ఆహార పదార్థాలు వస్తువులు చిందర వందర చేస్తున్నాయి.కిరాణ షాపులు, పండ్ల దుకాణాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.షాపులోని వస్తువుల కు రక్షణగా జాలీలను ఏర్పాటు చేసుకుంటున్నారు.కోతుల బెడదతో పెంకు టిళ్లు,రేకుల ఇళ్లు ధ్వంసమవుతున్నాయి.ఆరు బయట ఎండబెట్టిన పప్పు దినుసులు,ఇతర ఆహార పదార్థాలనూ కోతులు వదలడం లేదు.ఇళ్లలో ఉన్న మామిడి, జామ, బొప్పాయి,ఇతర పండ్ల చెట్లు, కూరగాయల చెట్లను పంటలనూ కోతులు వదలకుండా ధ్వంసం చేస్తున్నాయి.

**భయాందోళనలో ప్రజలు...**

కోతుల బెడద రోజు రోజుకు ఎక్కువ కావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ప్రభుత్వ కార్యాలయాల ముందు కోతులు ఎక్కువగా తిష్ట వేస్తున్నాయి.గీసుగొండ తహసిల్దార్ కార్యాలయం,మండల ప్రజా పరిషత్ కార్యాలయం,స్థానిక పోలీస్ స్టేషన్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద కోతుల బెడద ఎక్కువగా ఉంది.ఇళ్లలో చొరబడి వీరంగం సృష్టిస్తున్న కోతులను తరిమే ప్రయత్నంలో ఎదురు తిరిగి దాడి చేసి గాయపరుస్తున్నాయి.చాలా మంది కోతుల దాడిలో గాయపడి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. కొంతమంది కోతుల దాడిలో గాయపడి చికిత్స పొందినట్లు గీసుగొండ పిహెచ్సీ వైద్యులు తెలిపారు.కోతుల నియంత్రణకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కోతులను బందించి అటవీ ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. తాము చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని,వాటి నియంత్రణ కోసం ప్రత్యేక నిధులు కేటాయించి కోతుల బారి నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు.

**తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం...**

**ముల్క సత్యనారాయణ( కిరణం షాప్)గీసుగొండ**



కోతులు ఇళ్లలోకి చొరబడి వస్తువులను చిందర వందర చేస్తున్నాయి. కిరణం షాప్ లోని తినుబం డారాలు,ఆహార పదార్థాలు, కూరగాయలను ఎత్తుకెళ్తున్నాయి.ఇతర పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. వీటిని తరిమేందుకు ప్రయత్నిస్తే అవి దాడులకు దిగుతున్నాయి.అధికారులు స్పందించి వెంటనే నియంత్రణ చర్యలు చేపట్టాలి.



**తిరుమల పురుషోత్తమ చారి**

**( ఎలుకుర్తి హవేలీ గ్రామం)**

ఇళ్లలోకి జొరబడి ఏది దొరికితే అది ఎత్తుకెళ్లుతున్నాయి,అదిలించబోతే మీదపడి కరుస్తున్నాయని,చేతిలోనో, సంచిలోనో ఏదైనా తీసుకుని వీధుల్లో నడుస్తున్నవారి పైనా దాడి చేస్తున్నాయి.కోతుల బెడద నుండి ప్రజలను రక్షించాలి.

# పీఆర్టీయు టీ ఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



కేసముద్రం,డిసెంబర్ 31, మేజర్ న్యూస్ (సూర్య): పీఆర్టీయు టీ ఎస్ 2025 క్యాలెండర్, కేసముద్రం మండల క్యాలెండర్ ను మంగళవారం కేసముద్రం మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు టీఎస్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గోపాల శ్రీధర్,ప్రధాన కార్యదర్శి బీరం జనార్దన్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి వీరభద్రయ్య,దేవ్ సింగ్, వెన్నెల, వేలాంగిని మేరీ తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న వీరబోయిన రజిత లక్ష్మణ రాజు



కేసముద్రం,డిసెంబర్ 31, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు, యువజన నాయకుడు వాంకుడొత్ తరుణ్ నాయక్ ఆంజనేయ కన్నె స్వామి ఇరుముడి పూజ కార్యక్రమం మంగళవారం నిర్వహించగా వి ప్రైమ్ మీడియా మేనేజింగ్ డైరెక్టర్ వీరబోయిన రజిత లక్ష్మణ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి,మహబూ బాబాద్ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీను నాయక్, ఎన్.ఎస్.జి కమాండో వాంకుడొత్ సురేష్ నాయక్ ,ప్రశాంత్ రెడ్డి,సాయి,గురు స్వామి మంగీలాల్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాప్ యజమానుల నూతన సంఘం ఏర్పాటు




ఇనుగుర్తి, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలో గల ఫర్టిలైజర్ షాప్ యజమానులు మంగళవారం నూతన సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు.సంఘానికి అధ్యక్షులుగా కాసాని ఐలయ్య యాదవ్,ఉపాధ్యక్షులుగా గంజి సురేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా దాసరి సంపత్,కోశాధికారిగా నూకల యాకయ్యను కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన ఫర్టిలైజర్ షాప్ యజమానుల సంఘం మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్ నాయక్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్ లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జాటోత్ సంతోష్,బానోత్ మోహన్,సోమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానలో ప్రసవాలు జరిగేలా చూడాలి




**- మంగళ,శుక్రవారాలలో డ్రై డే పాటించాలి**

**- జిల్లా వైద్య అధికారి గుండాల మురళీధర్**

మరిపెడ,డిసెంబర్ 31,మేజర్ న్యూస్(సూర్య):ప్రభుత్వ దావాఖానాలో సుఖ ప్రసవాలు జరిగేలా చూడాలని,ప్రతి మంగళ,శనివారాలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గుండాల మురళీధర్ అన్నారు.అనంతరం వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ప్రతి గర్భిణి ప్రభుత్వ దవాఖానాలలో మొదటి మూడు నెలలు నమోదు అయ్యేవిధంగా చూడాలని,ప్రతి బుధ,శనివారాలలో పిల్లలకి ఇచ్చే వ్యాక్సిన్ క్రమం తప్పకుండా ఇచ్చి ప్రతిదీ ఆన్లైన్లో అయ్యేలా చూడాలన్నారు.అదేవిధంగా టీబి జబ్బు ఉన్న వారిని గుర్తించి మందులు వాడేలా చూడాలన్నారు.ఆసంక్రిమిక వ్యాధులైన బీపీ,షుగర్ ఉన్నవారికి మందులు అందజేయాలన్నారు. తెలంగాణ డైకోస్టిక్ కి క్రమం తప్పకుండా రక్త నమూనాలు పంపాలన్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి,డాక్టర్ స్వామి,సూపర్వైసోర్ కృష్ణ, ఆచార్యులు,సుదర్శన్,లక్ష్మి, మాధవి,హెల్త్ అసిస్టెంట్ వీరయ్య,ఏఎన్ఎంఎస్ తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం నేత బాణాల రాజయ్యను పరామర్శ



మరిపెడ,డిసెంబర్ 31,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాద్ జిల్లా మరిపెడ మండల సిపిఎం నాయకులు బాణాల రాజన్న మనుమడు కుమారుని కొడుకు బాణాల సాత్విక్ (3) డిసెంబర్ 30న హైదరాబాదులో అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలిసిన వెంటనే సిపిఎం నాయకులు హుటా హుటిన తాళ్ల ఉకల్ గ్రామంలోని మృదేహాన్ని సందర్శించారు.వారి కుటుంబానికి ప్రాగడ సంతాపం సానుభూతిని వ్యక్తం చేసి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా చిన్నారికి నివాళులర్పించారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్,మండల నాయకులు జిన్నా లచ్చన్న, కందాల రమేష్,బోడ పట్ల రాజశేఖర్,అల్లి శ్రీనివాస్ రెడ్డి,నందిపాటి వెంకన్న,షరీఫ్,తాటికొండ అనంత చారి,పుల్లూరి దేవయ్య, బాణాల ఎల్లయ్య, దొంతు సోమయ్య,మమత, శైలజ,తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి



**రిజర్వేషన్లు రాజ్యాంగం కల్పించిన హక్కు!**

**- అబ్బాయిపాలెం గ్రామ సభలో**

**- తహసీల్దార్ డి.సైదులు**

మరిపెడ,డిసెంబర్ 31,మేజర్ న్యూస్(సూర్య):ప్రభుత్వ పరమైన ఫలాలు పొందడం పౌరుల హక్కు అని,భారత రాజ్యాంగంలో పౌరుల కోసం బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి హక్కులు రూపొందించాలని మరిపెడ తాసిల్దార్ డి.సైదులు అన్నారు.మంగళవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ ఆధ్వర్యంలో మరిపెడ మండలం అబ్బయిపాలెం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవంపై పౌరులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ చదువు లేక ప్రభుత్వ పథకాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు.భారత రాజ్యాంగంలో పౌరుల కోసం పొందుపరచిన రిజర్వేషన్లు, ప్రత్యేకంగా కేటాయించిన పథకాలు పొందడం కూడా మీ హక్కుగా భావించాలని తెలియజేశారు.అవసరాలను అర్జీ రూపంలో తీసుకొని వస్తే చట్టపరిధిలో న్యాయం చేస్తామన్నారు.ప్రతి ఒక్క మనిషికి రాజ్యాంగపరంగా జీవించే హక్కు ఉందని ఇతరుల స్వేచ్ఛకు భంగం కలగనంత వరకు మీ స్వేచ్ఛను ఉపయోగించుకోవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆర్.శరత్ చంద్ర,ఏఎస్ఐ- హనుమంతు,మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ల అధ్యక్షులు గుర్రాల రాములు,అబ్బాయి పాలెం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గడిచిన రోజులను గుర్తు చేసుకుందాం రాబోయే రోజులను రసవత్తరంగా రూపొందించుకుందాం





## 47 సంవత్సరాలుగా డైరీ రాస్తున్న కుసుమ రమేష్

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 31, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసిటిసి కౌన్సిలర్ గా పని చేస్తున్నారు. ఆసుపత్రికి వచ్చిన వారికి ఆరోగ్యం పై అవగాహన కల్పించడమే కాకుండా గ్రామాలలో పాఠశాలలలో కాలేజీలలో ప్రజలకు విద్యార్థులకు ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ఉంటారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ మరియు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డ్స్ రావడమే కాకుండా ఎన్నో రకాలైన సన్మానాలు ప్రశంస పత్రాలు లభించాయి.... 25 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా యోగ తాను చేస్తూ మరి కొంత మందికి నేర్పిస్తున్నారు...... వీరు 12 సంవత్సరాల వయసు ఉన్నప్పటి నుండే గ్రంథాలయాలకు వెళ్లేవారు. వివిధ రాజకీయ మరియు ఉద్యమకారుల జీవిత చరిత్రలు చదువుతున్న క్రమంలో వారు డైరీలు రాసేవారని తెలుసుకొని 1979 నుండి డైరీలు రాయడం అలవాటు చేసుకున్నారు. విద్యార్థి దశ నుంచి ప్రతి రోజు ఎదుర్కొన్న సమస్యలను అనుభవాలను మంచి జ్ఞాపకాలను ప్రతిరోజు డైరీలో రాస్తూ ఉంటారు. 47 సంవత్సరాలుగా డైరీ లు భద్రపరచడమే మంటే,.. వారు వాటిపై చూపిస్తున్న శ్రద్ధ ఎంతో ఉందో అర్థం అవుతుంది. డైరీ ప్రతిరోజు రాయడం వలన ఎలాంటి ఉపయోగాలు ఉంటాయో వారి మాటలలో తెలుసుకుందాం. గడచిన రోజుల యొక్క విషయాలు రాస్తూ ఉంటే మానసిక ఒత్తిడి తగ్గుతుంది గడిచిన రోజులలో చేసిన తప్పు ఒప్పులను సరిదిద్దుకోవడం జరుగుతుంది...సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా ఉంటుంది.పనులను వాయిదా వేయడం తగ్గుతుంది. జ్ఞాపక శక్తిని మెరుగుపరుస్తుంది.నిన్నటి కంటే ఈరోజు ఇంకా ఉన్నతంగా ఉండే అవకాశాలు మనం పెంపొందించుకుంటాము.మనం బాల్యంలో యుక్త వయసులో ఉన్నప్పుడు డైరీలు రాయడం అలవాటు చేసుకుంటే య వ్వనంలో నడివయసులో వృద్ధాప్యంలో ఏ విధంగా ఉండాలో ముందే ప్లాన్ చేసుకుంటాము..... మొత్తానికి మన యొక్క జీవనశాలి అత్యుత్తమంగా ఉండడానికి మరొకరికి ఆదర్శంగా ఉండడానికి దోహదపడుతుంది.

# షుగర్ బిపి పరీక్షలు సమయానికి చేయించాలి

## సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్



మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 31, మేజర్ న్యూస్(సూర్య):బస్తీ దావకాన ను పర్యవేక్షించి నా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ షుగర్ మరియు బిపి ఉన్న వారిని నెలకు ఒకసారి పరీక్షలు చేయించాలని కోరినారు అలాగే థైరాయిడ్ వివిధ జబ్బులతో బాధపడే వారి యొక్క రక్త నమూనాలను సేకరించి టీ హబ్కు పంపించాలని తెలిపినారు పరీక్షల అనంతరం డాక్టర్ కి చూపించి తగిన మందులను అందజేయాలని కోరినారు అలాగే బస్తీ దావకానకు వచ్చేవారికి పరీక్షించి మందులను అందజేయాలని కోరినారు అలాగే కుక్క కాటు మందులను అందుబాటులో ఉంచుకోవాలని కోరినారు రెగ్యులర్ ఓపిని పెంచాలని అలాగే గర్భిణీలను సకాలంలో నమోదు చేయాలని కోరినారుఈ కార్యక్రమంలో డాక్టర్ శివ స్టాఫ్ నర్స్ భవాని ఫార్మసిస్ట్ రామారావు మరియు సపోర్టింగ్ స్టాఫ్ హేమలత యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు,బాలికలకు రక్షణగా షీ టీమ్స్




మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 31, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా ది: 31-12-2024 న మహబూబాబాద్ ఆర్టీసీ బస్టాండ్ ఏరియాస్ నందు ప్రయాణికులు ఉద్దేశించి షీ టీం ఎస్ఐ సునంద ప్రయాణికులకు కొన్ని సూచనలు చేశారు.
లి ప్రయాణాలలో ఎలాంటి మద్యం సేవించి ప్రయాణించకూడదని, మద్యం సేవించి వాహనాలు నడిపిన, అల్లర్లకు పాల్పడిన లేదా మహిళలను గాని బాలికలను గాని మద్యం మత్తులో ఇబ్బందులకు గురిచేసిన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని సూచించారు. కావున తల్లిదండ్రులు ఇట్టి విషయాన్ని గమనించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రయాణికులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు ఫోక్సో చట్టం గురించి వివరించారు. విద్యార్థులు గాని మహిళలు గాని వేధింపులకు గురైతే ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు.జిల్లాలోని చాలాచోట్ల ఆకతాయిలను షీ టీం పట్టుకున్నదని, మహిళలను మరియు విద్యార్థినిలను ఎవరు వేధించిన లేదా వేధింపులకు గురి చేసిన వారి ఆట కట్టించి ఫిర్యాదురాలు ఇచ్చినటువంటి వివరాలను గోప్యంగా ఉంచుతామని సూచించారు. ఫోన్లో నూతన పరిచయాల వలన చాలామంది మోసపోతున్నారని ,తెలియని వ్యక్తుల నుండి వీడియో కాల్స్ ద్వారా ఇరకాటంలో పడుతున్నారని, చదువుకునే విద్యార్థినిలు ఇన్స్టాగ్రామ్ ద్వారా చాటింగ్ చేసి మీ యొక్క విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా చదువులపై దృష్టి సారించాలని వారిని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో, చౌరస్తాలలో, పబ్లిక్ ఎక్కువ తిరిగే ప్రదేశంలో మా యొక్క షీ టీమ్స్ పనిచేస్తాయని, బాధితులు టోల్ ఫ్రీ నెంబర్ 100 లేదా షీ టీం నెంబర్ 8712656935 నెంబర్ కి ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టిసి బస్టాండ్ సిబ్బంది ప్రయాణికులు విద్యార్థిని విద్యార్థులు మరియు షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా జవాన్ల నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ,జవాన్లు



మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 31, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా ఆర్మీ సైనికులు కొట్ట నగేష్, కోడుమూరి మహేష్,బోడ మల్సూర్,ఎన్బిజి తిలక్, సంద భాస్కర్,బద్దుల సుధాకర్ జగన్ నాయక్,దీకొండ క్రాంతి,విజయ్ కుమార్,నరేష్ మరియు సీనియర్లు,మాజీ సైనికులు అందరూ కలిసి మంగళవారం నూతన సంవత్సరం సందర్భంగా 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ( ఎక్స్ ఆర్మీ),అజారుద్దీన్(ఎక్స్ ఆర్మీ), చేతులు మీదుగా ప్రారంభం చేయించడం జరిగింది. దేశ సేవలో ఉన్న సైనికులకు ఎస్పీ అభినందనలు తెలిపారు.ఇలాంటి మంచి పనులు చేసి దేశ రక్షణ లో కూడా నీతి నిజాయితీగా సేవలు కొనసాగించాలి.అని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైనికులు మరియు మాజీ సైనికులు సీనియర్లకు ప్రశంసల తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా జిల్లా కోర్టు ఉద్యోగి ముబీన్ అహ్మద్ నియామకం



మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 31, మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణా రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా మహబూబాబాద్ పట్టణ నివాసి ప్రిన్సిపల్ జిల్లా కోర్టు ఉద్యోగి అయిన ముబీన్ అహ్మద్ ను నియమిస్తూ కేంద్ర కమిటీ 30-12-2024 నాడు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. తక్షణమే వీరి నియామకం అమలులోకి వస్తుంది అని తదుపరి ఎన్నిక జరిగే వరకు వీరి నియామకం కొనసాగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగింది. ఇక యూనియన్ నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయుటకు ఈ యూనియన్ ఆశయాలైన నూతన పెన్షన్ విధానం రద్దు మరియు పాత పెన్షన్ విధానం అమలుకు సంఘం నియమావళికి అనుగుణంగా పూర్తి స్థాయి లో సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ విభాగాన్ని నిర్మాణాత్మకంగా పటిష్టం చేసేందుకు కృషి చేయాలని సూచిస్తూ, కేంద్ర కమిటీ అధ్యక్షుడు స్థితప్రజ్ఞ, ప్రధానకార్యదర్శి శ్రీకాంత్ వీరిని అభినందించారు. ఈ సందర్భంగా ముబీన్ అహ్మద్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి తనను రాష్ట్రకార్యదర్శిగా నియమించిన కేంద్రకమిటీ నాయకులకు, జిల్లానాయకులకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ కమిటీ ఆశయాలను దృఢచిత్తంతో కొనసాగిస్తానని తెలిపెను.

## ప్రాథమిక పాఠశాలలో సరస్వతి మాత విగ్రహావిష్కరణ



పరకాల రూరల్ డిసెంబర్ 31 మేజర్ న్యూస్:నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం సరస్వతి మాత విగ్రహావిష్కరణ జరిగింది. వాసవి క్లబ్ హనుమకొండ మరియు వాసవి క్లబ్ వనిత హనుమకొండ గ్రేటర్ వారి ఆధ్వర్యంలో చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో కే సి జి ఎఫ్ జిల్లా గవర్నర్ గంప సాంబమూర్తి సరస్వతి మాత విగ్రహవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మెంబర్స్ విడియాల నూతన్ కుమార్, పబ్బతి నాగభూషణం, పాలడుగుల లక్ష్మణ్ కాంత్, అయిత వెంకటేశ్వర్లు, ఇరుకుల్ల శ్రీనివాస్, మాదం శెట్టి సంపత్ పాఠశాల, ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, చర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి,నందిపాటి సంధ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



కొత్త గూడ డిసెంబర్ 31 (మేజర్ న్యూస్ ( సూర్య) కొత్తగూడ మండలం కిష్టాపురం ములమలుపు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు. కొత్తగూడలో పనులు ముగించుకొని కార్లాయి కి వెల్తున్న గుమ్మడి కిట్టు,పిడబోయిన సందీప్, లకు తీవ్ర గాయాలుకాగామరో వ్యక్తికిస్వల్పగాయాలయ్యాయిచికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# తలారి వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి



**తలారి వెంకటేశ్వర్లు 12వ వర్ధంతి సభలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి**

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 31, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక వివేకానంద సెంటర్ లో నేడు అమరజీవి ప్రజానాయకుడు సిపిఐ మాజీ పట్టణ సహాయ కార్యదర్శి కామ్రేడ్ తలారి వెంకటేశ్వర్లు 12వ వర్ధంతి సభ మంగళవారం నిర్వహించడం జరిగింది
ఈ వర్ధంతి కార్యక్రమానికి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణంలో సిపిఐ పార్టీకి తలారి వెంకటేశ్వర్లు చేసిన సేవలు మరువలేనివి అన్నారు పాత బజార్ ఉద్యమంలో ఆయన చేసిన సేవలు నిత్యం ప్రజల మధ్యలో ఉండి వారి సమస్యలకై అనునిత్యం పోరాడేవాడు అన్నారు తెలంగాణ ఉద్యమంలో కూడా అనునిత్యం పోరాటం చేశాడన్నారు తెలంగాణ ఉద్యమంలో బందు పాటించినప్పుడల్లా ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిలబడి బస్సులు ఆపి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపిన వ్యక్తి తలారి వెంకటేశ్వర్లు అని అన్నారు భూ పోరాటాలలో కూడా ఆయన చేసిన సేవలు మరువలేనివి అన్నారు తలారి వెంకటేశ్వర్లు చేసిన సేవలకు సిపిఐ ఏర్పాటు చేసిన కాలనీకి తలారి వెంకటేశ్వర్లు కాలనీగా నామకరణం చేయడం జరిగింది అన్నారు పాత బజార్ సిపిఐ ఉద్యమానికి ఆయన సేవలు మరువలేనివి అన్నారు పాత బజార్ లో పార్టీని పెంపొందించడానికి అనునిత్యం కృషి సల్పినాడు అన్నారు ఆ ప్రాంతంలో చిరుగు వ్యాపారులకు గుంచి దారులకు ఆయన చేసిన సేవలు ఎన్నో ఉన్నాయి అన్నారు తలారి వెంకటేశ్వర్లు గారు ప్రజల్లో కలిసిపోయి పెద్ద చిన్న తారతమ్యం లేకుండా అందరితో స్నేహంగా ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే గొప్ప నాయకుడు అని కొనియాడారు
ఈ వర్ధంతి కార్యక్రమంలో పెరుగు కుమార్ రేషపల్లి నవీన్, ఆబోతు అశోక్ హర్షవర్ధన్ మిరియాల మల్లికార్జున్ బాధావతు బాలాజీ రాగం మల్లయ్య తలారి వెంకటేశ్వర్లు కూతురు కుమారి గాదం శ్యాం ప్రసాద్ యాదవ్ దోని కేని రమేష్ కోన సత్యం బోల్ల భద్రయ్య చిలువేరు వికాస్ మద్దినేని నర్సమ్మ ఐలయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# చర్లపల్లి ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే రేవూరి





పరకాల రూరల్ డిసెంబర్ 31 మేజర్ న్యూస్: నడికుడ మండలంచర్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలను మంగళవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పర్యటనలో భాగంగా గ్రామం పైనుండి వెళ్తూ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలను తనిఖీ చేసే సందర్భంలో విద్యార్థులు రాగి జావ తాగుతుండగా రాగిజావ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకుని, విద్యార్థులతో రాగి జావా తాగారు. వంట రూమును పరిశీలించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో 2025 సంవత్సరం పిల్లల ఫోటోతో కూడిన క్యాలెండర్ ను శాసనసభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా చర్లపల్లి పాఠశాల ఉందని, ఇక్కడి పరిసరాలు, వసతులు,చాలా బాగున్నాయని విద్యార్థులు చాలా చక్కగా ఉన్నారని, విద్యార్థుల ఫోటోతో కూడిన క్యాలెండర్ను చూసి ఎమ్మెల్యే బాగుందన్నారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పడిన గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి ని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఈ సందర్భంగా అభినందించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకుని 80 మంది విద్యార్థులకు గాను ఈరోజు హాజరైన విద్యార్థులు సంఖ్య 77 అని తెలుసుకుని విద్యార్థుల హాజరుపట్ల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ తీసుకుంటున్న చర్యలను అభినందించారు.

# నార్లాపూర్ వరద ముప్పు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి







### శాశ్వత ప్రతిపాదికన ప్రణాళికలు సిద్ధం చేయాలి

### అధికారులకు ఆదేశాలు

పరకాల రూరల్ డిసెంబర్ 31 మేజర్ న్యూస్: నడికుడ మండలం నార్లాపూర్ గ్రామం లోని వరద ముంపు ప్రాంతాలను మంగళవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పరిశీలించి గ్రామం ముప్పుకు గురి కాకుండా శాశ్వత ప్రతిపాదికన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నార్లపూర్ గ్రామంలోని పెద్దవాగుపై బ్రిడ్జి, చెక్ డ్యామ్, మత్తడి కాల్వను అధికారులతో కలిసి పరిశీలించారు. కల్వర్టు ఇరువైపులా,మత్తడి పక్కన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వమని పేదల ప్రభుత్వమని రాష్ట్ర ప్రజలు ఎవరు కంట కన్నీరు పెట్టనివ్వదని మళ్లీ వర్షాకాలం వచ్చే సమయానికి నార్లాపురం గ్రామంలోని సమస్యలన్నీ పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



ఇనుగుర్తి, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన వర్దోలు సతీష్ (36) వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున 2:15 నిమిషాలకు మృతి చెందాడు.కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడి భార్య అనూష గత నాలుగు సంవత్సరాల క్రితం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోవడంతో మద్యానికి బానిసైన వర్దోలు సతీష్ ప్రతిరోజు త్రాగి ఇంటికి వెళ్లేవాడు.ఇదే క్రమంలో 27-12-2024 రోజున ఉదయం 8:00 గంటలకు మద్యం తాగి ఇంటికి వెళ్లే మార్గం మధ్యలో చిన్న బస్టాండ్ లోని అంగడి ప్రాంతంలో కళ్ళు తిరిగి వెనకకు పడిపోగా తలకు తీవ్ర గాయం అవ్వడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు.మృతుడి తండ్రి సాయిలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.మృతుడికి కుమార్తె వైష్ణవి కలదు.

## పరిస్థితులకు అనుకూలంగా మనం ఉండాలి

## ఎంపీడీవో అనిల్ కుమార్



ధర్మసాగర్ డిసెంబర్ 31 (మేజర్ న్యూస్) పరిస్థితులను మనకు అనుకూలంగా మలుచుకుంటూ సుఖమైన జీవితాన్ని గడపాలని స్థానిక ఎంపీడీవో అనిల్ కుమార్ కోరారు. ధర్మసాగర్ మండలంలోని రాయగూడెం గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఆయన గ్రామస్తులను దర్శించి మాట్లాడారు. ప్రతి పౌరుడు తమ హక్కులను తెలుసుకుంటూ జీవనం కొనసాగించాలని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పౌర హక్కులు ఎంతో ముఖ్యమైనవని ఆయన అన్నారు. పౌరులు తమ హక్కుల తో పాటు విధులను సైతం పాటించి మంచి జీవన విధానాన్ని కొనసాగించాలని ఎమ్మార్వో సదనందం అన్నారు. ప్రతినెల చివరి రోజున రాష్ట్రప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించి తలపెట్టిందని ఎమ్మార్వో తెలిపారు. గ్రామంలోని పౌరులకున్న సమస్యలు తెలుసుకోవడంతో పాటు వాటి పరిష్కారం కోసం ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా రాయగూడెం గ్రామ ప్రజలు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో నారాయణపురం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ



**మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి**

**కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నారాయణపురం రైతుల భూ సమస్య పరిష్కారం**

**రైతుల పేరు అడవిగా ఉన్న పదాన్ని తొలగింపు**

**సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ, మార్కెట్ చైర్మన్**

కేసముద్రం,డిసెంబర్ 31, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మండలం లోని నారాయణపురం రైతులకు ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చ నున్నదని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని నారాయ ణపురం గ్రామం భూ సమస్యకు పరిష్కారం చూపుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ పోరిక బలరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వం నారాయణపురం గ్రామాన్ని ధరణి వెబ్ సైట్ లో చేర్చినప్పుడు రైతులు తమ భూములపై హక్కులు కోల్పోయారని, రైతు పేరు, తండ్రి పేరు అడవి గా నమోదు చేసి పట్టా పాస్ పుస్తకాలను జారీ చేసిందని, అప్పటి నుండి రైతులు తమ భూములను అమ్మలేక, కొనలేక పండిన పంటలను సైతం అమ్మడానికి నానా ఇబ్బందులు పడ్డారని అన్నారు. ప్రభుత్వ పథకాలను సైతం పొందలేకపోయారని మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆవేదనను తొలగించడానికి గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి స్థానంలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి ఏర్పాటుచేసి రైతుల ఖాతాలలో ఉన్న అడవి పదాన్ని తొలగించడంతో రైతుల సమస్యకు పరిష్కారం లభించిందని,త్వరలో రైతులు తమ పేరుపై పట్టాదారు పాస్ పుస్తకాలు పొందనున్నారని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ మాజీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కదిర సురేందర్, బండారు వెంకన్న, టౌన్ అధ్యక్షులు రావుల మురళి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలేపాక నాగరాజు, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిదురాల వసంతరావు, మహమ్మద్ అయూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, దన్నసరి మాజీ ఉపసర్పంచ్ బానోత్ చిన్న వెంకన్న తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక "2025 "క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీడీవో ఆంజనేయులు



పరకాల రూరల్ డిసెంబర్ 31 మేజర్ న్యూస్: నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజలకు ప్రభుత్వానికి అధికారులకు వారధిగా నిలుస్తున్న పత్రిక సూర్య దినపత్రిక అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు. మరియు సూపర్డెంట్ శైలశ్రీ ."2025"సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు పరకాల మండల ప్రజలకు మరియు సూర్య దినపత్రిక పాఠకులకు పత్రిక రిపోర్టర్లకు మండల పరిషత్ కార్యాలయ సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల సూర్య దినపత్రిక రిపోర్టర్ గడ్డం బాలరాజు. మరియు జూనియర్ అసిస్టెంట్ ప్రియాంక. పంచాయతీ కార్యదర్శులు లక్ష్మణ్. కిరణ్ సుమలత. శ్రీనివాస్. రిజ్వానా. శ్రీనివాస్. టైపిస్ట్ మసూద్ అలీ. కంప్యూటర్ ఆపరేటర్స్ అనిత. రమేష్. మరియు కార్యాలయ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు తప్పవు సీఐ ప్రవీణ్ కుమార్




ధర్మసాగర్ డిసెంబర్ 31 (మేజర్ న్యూస్) ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలందరూ ఆంగ్ల నూతన సంవత్సర దినాన్ని సుఖసంతోషాలతో జరుపుకోవాలని స్థానిక సీఐ ప్రవీణ్ కుమార్ కోరారు. అలాగే శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రాత్రి ఒంటిగంట తర్వాత ఎమర్జెన్సీ పరిస్థితిలో తప్ప ఎవరూ బయటికి రాకూడదని, డీజే లు, ర్యాలీలు నిర్వహించరాదని వారు అన్నారు. నూతన సంవత్సర సందర్భంగా ప్రజలంతా శాంతిభద్రతకు భంగం కలగకుండా వేడుకలు నిర్వహించుకోవాలని ఆయన కోరారు. నూతన సంవత్సరం పేరుతో అల్లర్లు సృష్టిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రజా జీవనానికి ఆటంకం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఈ వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు. 2025 సంవత్సరం ఆది నుండి అంతవరకు అంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. నూతన సంవత్సరం పేరుతో ఎలాంటి అలజడు లు సృష్టించరాదని ఆయన కోరారు. మండలంలోని యువత మద్యం మత్తులో డ్రైవింగ్ చేయరాదని ఆయన హెచ్చరించారు. మత్తుకు బానిసై గ్రామాల్లోని యువకులు పరిధి దాటినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ అందజేత




పరకాల రూరల్ డిసెంబర్ 31 మేజర్ న్యూస్: ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో నడికుడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాటర్ ప్యూరిఫైర్ అందజేయడం జరిగింది. అనంతరం పాఠశాలలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు దొంతుల శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ రీజినల్ చైర్మన్ సంపత్ సోదరుడు "క్రీ శే" సదానందం జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ మరియు వాటర్ ట్యాంక్ అందజేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ వారు మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలి







**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31,మేజర్ న్యూస్ (సూర్య కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ బయ్యారం, గార్ల,డోర్నకల్, మండలంలోని పలు గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేశారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల నిర్వహించాలని అన్నారు. ఇప్పటివరకు వచ్చిన ధాన్యం వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు.ధాన్యానికి సంబంధించి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా పడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మ్యాచర్ ఏ విధంగా ఉంది అని చెక్ చేశారు. సెంటర్‌కు కేటాయించిన రైస్ మిల్లులకు ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తూ రైస్ మిల్లులకు వేగవంతంగా త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగే లా చూడాలని, కొనుగోలు ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## పార్లమెంటుసభ్యులు వద్దిరాజు రవిచంద్ర

వరంగల్ ప్రతినిధి డిసెంబర్31 మేజర్ న్యూస్ (సూర్య)భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ రవిచంద్ర తెలంగాణ వాసులు, దేశవిదేశాలలో స్థిరపడిన, నివసిస్తున్న తెలంగాణ బిడ్డలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.నూతన సంవత్సరం-2025 ఆరంభం సందర్భంగా వేడుకలను ప్రశాంతంగా, ఆనందంగా, ఎటువంటి



ప్రమాదాలు చోటుచేసుకోకుండా జరుపుకోవలసిందిగా,మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని యువతకు ఎంపీ రవిచంద్ర హితవు పలికారు.కొత్త ఆలోచనలు, ఆకాంక్షలు,సుస్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణ, నిబద్ధత, పట్టుదలతో ముందుకు సాగుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఎంపీ వద్దిరాజు యువతను కోరారు.కొత్త సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో తులతూగాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అభిలషించారు.